www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 31, జనవరి 2026 పేజీలు:4




వనపర్తి మున్సిపల్ పీఠం

# ఆర్యవైశ్యులకు దక్కేనా?

- చైర్మన్ రేసులో ఆర్యవైశ్యుల పేరు ముందు
- తర్వాతి స్థానాల్లో బీసీల పేర్ల పరిశీలన

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాసయాదవ్ జగత్‌పల్లి)-జనవరి 30:

వనపర్తి మునిసిపాలిటీపై ఆర్యవైశ్యులు గురిపెట్టారు. లేక లేక ఆర్యవైశ్యులకు అవకాశం వస్తుందని ఊరంతా ప్రచారం జరగడంతో ఆ సామాజిక వర్గమంతా పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి వస్తున్నట్లుగా కనబడుతోంది. వనపర్తి జిల్లా చరిత్రలో ఆర్యవైశ్యులకు అవకాశం దక్కుతుందనే ప్రచారంతో జిల్లా కేంద్రంలోని వివిధ వార్డుల్లో ఉన్న ఆర్యవైశ్యులంతా పురపీఠం చేజిక్కించుకోవాలని మిగతా 2లో..





## గల్లీగల్లీలో జోరందుకున్న కాంగ్రెస్ ముందస్తు ప్రచారం

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**ఎంఎల్‌ఏ యశస్వినీరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి**

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 30:

మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని పట్టణం గల్లీగల్లీలో జోరుగా కాంగ్రెస్ పార్టీ ముందస్తు ప్రచారం కొనసాగుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. తొర్రూర్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, 13వ, 15వ వార్డుల్లో ముందస్తు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 2లో..

# తల్లీ.. వెళ్లొస్తాం.. మళ్లొస్తాం..

- కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మలు
- మండలంలో ఘనంగా మినీ మేడారం జాతరలు





భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 30:

నిండు పున్నమి వెన్నెల కాంతుల్లో అమ్మలిద్దరూ కొలువుదీరడంతో మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు బారులు తీరారు. మండలంలోని ముల్కనూర్ సహా పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న మినీ మేడారం జాతరలు శుక్రవారం జనసందోహంతో కిక్కిరిశాయి. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సమ్మక్క–సారలమ్మ గద్దెల చుట్టూ ప్రదక్షిణలు చేసి ఓడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించారు. కోళ్లు, మేకలు బలిచ్చి అక్కడికక్కడే వంటలు చేసుకుని నైవేద్యాలు సమర్పించారు. సిద్ధిపేట, కొమురవెల్లి తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో మూడో రోజు జాతర కనులపండువగా మిగతా 2లో..



# వనపర్తి మున్సిపల్ పీఠం ఆర్యవైశ్యులకు దక్కేనా?



(మొదటి పేజీ తరువాయి)

ఉవ్విళ్లూరుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి చాలామంది నాయకులు చైర్మన్ రేసులో ప్రచారంలో ఉన్నా ప్రస్తుతానికి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసా గుతూ వస్తున్న ఎస్ ఎల్ ఎన్ రమేష్ సతీమణి పోటీలో ఉండటంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం ఎస్ ఎల్ ఎన్ రమేష్ పోటీ చేసే 33వ వార్డులో 370పైచిలుకు ఓట్లు ఆర్యవైశ్యులు ఉండగా ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని 1800 వరకు ఓటర్లు ఉన్నారు. ఇందులో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ఓటర్లను తమకు అనుకూలంగా పక్కాగా రాబట్టు కొని మిగతా ఓటర్లను తన వైపు మలుచు కునేం దుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. వనపర్తి మునిసిపాలిటీలో కాంగ్రెస్ లోనే కాకుండా వివిధ రాజకీయ పార్టీల్లోనూ అధికార పార్టీ నుంచి ఎస్.ఎల్.ఎన్ రమేష్ పేరు వినపడు తుండడంతో రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. మునిసిపల్ పీఠాన్ని ఎలాగైనా చేజిక్కించుకునేందుకు ఖర్చుకు కూడా ఏ మాత్రం వెనకాడకపోవడంతో ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణి పోటీ తీవ్రతకు బిఆర్ఎస్, బిజెపి పార్టీలు విలవిలలాడుతున్నాయి. మునిసిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక స్థానాలు గెలిస్తే మునిసిపల్ పీఠం దాదాపుగా

ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణికే దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## నామికె వాస్తేగా బీసీల పేర్లు చర్చలోకి!

ఆర్యవైశ్య సామాజిక నాయకుడి సతీమణితో పాటుగా బీసీలకు చెందిన పలువురు పేర్లు వినిపిస్తున్నాయి. చైర్మన్ రేసులో వినిపిస్తున్న పలువురి బీసీల పేర్లకు ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణి పేరుకు ధీటుగా మాత్రం వినిపించకపోవడంతో బీసీ వర్గాల్లో చైర్మన్ పీఠంపై ఆశలు పెట్టుకున్న పలువురు నాయకులు క్షేత్రస్థాయిలో ఢీలా పడుతున్నట్లు కనపడుతోంది.

# గల్లీగల్లీలో జోరందుకున్న కాంగ్రెస్ ముందస్తు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఆయా వార్డులలో గల్లీగల్లీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్నారు. ఈ సమస్యల పరిష్కారా నికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడు తూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే చేపట్టిన పనులతో పాటు, రానున్న రోజుల్లో అమలు చేయనున్న అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసే కీలక ఎన్నికలని అన్నారు. పట్టణంలో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు అవసరమని, ప్రతి ఓటు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, వార్డు స్థాయి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.













# తల్లీ.. వెళ్లొస్తాం.. మళ్లొస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

సాగింది. కోరిన కోరికలు తీర్చమని అ మ్మని అంతఃకరణ శుద్ధితో ప్రా ర్థించారు.

## నాయకుల ప్రత్యేక మొక్కులు..

హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సు రేందర్‌రెడ్డి తదితర నాయకులు దర్శించు కుని మొక్కులు చెల్లిం చుకున్నారు.

## పోలీసుల భారీ బందోబస్తు..

జాతర ప్రశాంతంగా జరిగేలా పోలీసు లు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పరిశీలించారు. స్నాన ఘట్టాలు, క్యూ లైన్ల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా



చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సమస్యలు తలె త్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాలం టీర్లు కూడా భక్తులకు సహాయం అందించా రు. మండలంలోని పలు గ్రామాల్లో జాతర ప్రశాంతంగా కొనసాగింది.

## నేడు అమ్మవార్ల వన ప్రవేశం..

వనదేవతల జాతరలు కన్నులపండు వగా సాగిన నేపథ్యంలో నేడు సమ్మక్క, సా రలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు వనప్రవేశం చేయనున్నారు. నాలుగు రోజు ల పాటు జరిగిన జాతర అమ్మవార్ల వన ప్రవేశంతో ముగియనుంది. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తిరుగు ప్రయాణం ప్రారంభించారు. "తల్లి వెళ్లొస్తాం.. మళ్లొ స్తాం.. సల్లగా చూడమ్మా" అంటూ వేడు కుంటూ వెనుదిరిగారు. కోరిన కోర్కెలు నెర వేరితే వచ్చే జాతరకు కుటుంబ సమేతంగా తిరిగి వస్తామని ఆశీస్సులు తీసుకుని స్వగ్రామాలకు పయనమయ్యారు.

# నామినేషన్ కు 'బ్రహ్మం'డమైన ఆదరణ





-డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో భారీ ర్యాలీ.

-14వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పుట్టోజు శారద బ్రహ్మం చారి.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మునిసిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. గత మూడు రోజులుగా వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మరికొందరు పార్టీల ప్రమేయం లేకుండా స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ముగియనుండడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీ సంఖ్యలో నామినేషన్లు వేశారు. ఈ నేపథ్యంలో 14వ వార్డుకు చెందిన పుట్టోజు శారద బ్రహ్మం చారి నామినేషన్ వేశారు. బ్రహ్మం చారి గతంలో అదే వార్డుకు కౌన్సిలర్ గా కొనసాగడంతో పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డికి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డికి అత్యంత విశ్వాస పాత్రులు కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయన సతీమణి శారదకు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు. మొదట బ్రహ్మం గారి గుడిలో వారు ప్రత్యేక పూజలు చేశారు. వారి విజ్ఞప్తి మేరకు డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి బ్రహ్మంగారి గుడికి వచ్చి వారిని ఆశీర్వదించారు. ఎన్నికల్లో బాగా కష్టపడి భారీ మెజారిటీతో విజయం సాధించి రావాలని ఆకాంక్షించారు. అనంతరం వారు డప్పు చప్పుళ్ళు, బాణాసంచా పేల్చుతూ రాజీవ్ చౌరస్తా మీదుగా మునిసిపల్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, యాపర్ల రామ్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, సత్యనారాయణ చారి, మాధవాచారి, ఖాజా బాబా, గోనూరు రాజు, జి. రాజశేఖర్, కురుమూర్తి, పూజారి వెంకటస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## 19 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి రుహీన బేగం ఇలియాజ్ షరీఫ్ నామినేషన్

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 30**

సదాశివపేట పట్టణంలో రహీన బేగం ఇలియాస్ షరీఫ్ కు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రుహీన బేగం ఇలియాజ్ షరీఫ్ మాట్లాడుతూ 18వ వార్డు ప్రజలు 10 సంవత్సరాలుగా రెండుసార్లు ఇండిపెండెంట్ అభ్యర్థి అయినా కూడా కౌన్సిలర్ గా నన్ను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మరొకసారి అవకాశం ఇవ్వాలని, వార్డును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని, మూడవసారి గెలిపించాలని 18వ వార్డు ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. భారీ ఎత్తున 18వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తూ ఓటర్లను తనకే పట్టం కట్టాలని కోరడం జరిగింది.

# అరుణ్ జ్యోతికి మహిళల ఆదరణ

-32వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ సతీమణి అరుణ్ జ్యోతికి మహిళల ఆదరణ తగ్గడం లేదు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో మేఘారెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఖరారు కాకముందే ఆమె తన కాలనీలోని మహిళలను పోగు చేసి భారీ ఎత్తున ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరిగి విజయ బావుటా ఎగురవేశారు. అదే ఊపులో ఉన్న ఆమెకు మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు. 32వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా ఆమె శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా 32వ వార్డులోని కేడిఆర్ నగర్ లో గల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి భారీ మెజారిటీతో గెలుపొందాలని వేడుకున్నారు. అనంతరం ఆలయానికి సమీపంలో ఉన్న డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి తమను పార్టీ అభ్యర్థిగా ఆశీర్వదించాలని కోరారు. ఆ తర్వాత తన భర్త శ్రీనివాస గౌడ్ సారథ్యంలో డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బాణాసంచా కాల్చుతూ భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, యాపర్ల రామ్ రెడ్డి, తిరుపతయ్య యాదవ్, బాలపీర్ గౌడ్, తేజ నాయక్, రాహుల్ గాంధీ, సురేష్ గౌడ్, నరేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, పురుషోత్తం గౌడ్, నాగన్న గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిగా అపర్ణ శివరాజ్ పాటిల్



**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 30**

26వ వార్డ్ దీ=ూ అభ్యర్థిగా అపర్ణ శివరాజ్ పాటిల్ నామినేషన్ కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, సపనదేవ్, టిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, ఆత్మకూరు నగేష్, శివరాజ్ పాటిల్ , అమరేందర్ రెడ్డి, మరియు 26వ వార్డు సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అంతకుముందు స్థానిక బసవేశ్వర మందిరంలో నామినేషన్ పత్రాలను పూజా కార్యక్రమం నిర్వహించి అక్కడి నుండి బసవేశ్వర చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ సమర్పించడం జరిగినది.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

**ఫోకస్ న్యూస్, తొర్రూరు**

మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ వార్డు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ వార్డు అభ్యర్థులు మాట్లాడారు.. మమ్ముల్ని ఆశీర్వదించండి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి. అభివృద్ధి చేసి చూపిస్తామని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు అన్నారు.
వార్డులోని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ పథకాలు అందేలా,కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు సమకూరేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు....కల్వకుర్తి లో ఎన్నికలు ప్రశాంతం

తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా కల్వకుర్తిలో 100% పోలింగ్

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ జనవరి 30:**



తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం కల్వకుర్తిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.
తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్లో 25 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకో వడానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 203 మంది కౌన్సిల్ సభ్యులకు పోటీ పడ్డారు.
కల్వకుర్తి కోర్టులో 29 మంది న్యాయవాదులకు ఓటు హక్కు కలిగి ఉన్నారు. వీరంతా మధ్యాహ్నం రెండు గంటలకే ఓటు వేయడంతో ఇక్కడ 100% ఓటింగ్ జరిగింది.
జూనియర్ సివిల్ జడ్జి జె కావ్య ఎన్నికల అబ్జర్వర్ గా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జే నరేందర్ రెడ్డి ఎన్నికల అధికారిగా ఎన్నికల సహాయకులుగా ఎస్ మల్లేష్ లు ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగడం పట్ల న్యాయమూర్తి జె కావ్య హర్షం వ్యక్తం చేశారు



# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మైనారిటీ యువకులు

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ జనవరి 30:**

కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని మాజీ శాసన సభ్యులు జైపాల్ యదవ్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ యువకులు అతీక్ భారీ,ఇంతియాజ్, షన్ను, మహమూద్,షఫీ, ఆరీఫ్ మరియు 50 మంది యువకులకు జైపాల్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో మోసపోయిన ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారని అందువల్లనే ప్రజలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే ఉన్నాయని, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదని స్పష్టంచేశారు. మైనారిటీలకు సంక్షేమ పథకాలు అందించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను విస్మరించి కేవలం రాజకీయ లాభాలకే పరిమితమైందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల అభ్యున్నతికి లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా మైనారిటీలకు నిజమైన భద్రత, అభివృద్ధి బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమనే నమ్మకంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షుడు బావండ్ల మధు, మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,మాజీ కౌన్సిలర్, సూర్యప్రకాష్ రావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య,భగత్ సింగ్,మైనారిటీ నాయకులు తాహెర్ అలీ, ఆయూబ్, కరోనా ఖాదర్,ముఖరం ఖాన్,నజీర్,ఇజాజ్,సమి,అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం..

## చివరి రోజు ర్యాలీతో నామినేషన్లు వేసేందుకు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు..

**కల్వకుర్తి: నేటి ఫోకస్ న్యూస్ జనవరి 30**



: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 28న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగుస్తుండడంతో చివరి రోజు అభ్యర్థులు భారీగా తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద అభ్యర్థుల హడావిడితో కిక్కిరిసిపోయింది. చివరి రోజు 81 నామినేషన్లు దాఖలు చేసినట్లు కమిషనర్ మహమూద్ షేఖ్ తెలిపారు. మూడు రోజుల నామినేషన్ ప్రక్రియలో 108 మంది అభ్యర్థులు 152 నామినేషన్లు పత్రాలను అందజేశారు. వారిలో కాంగ్రెస్ పార్టీ నుండి 50, బిజెపి నుండి 39, బిఆర్ఎస్ నుండి 40, ఏఐఎంఐఎం 3, సిపిఐ 1, బీఎస్పీ 1, స్వతంత్రులు 17, ఇతరులు 2 నామినేషన్లు వేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమవళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కాగా నామినేషన్ల ఘట్టం ముగియడంతో అభ్యర్థులు ప్రచారాలకు సిద్ధమయ్యారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం నిర్ణయాలు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు జనవరి 30**




కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల సాయిలు అన్నారు. ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్, ఐఎఫ్ టీయూ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ....మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లు తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రామ్ జీ గా మార్చి పేదల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణ చట్టం 2025 ప్రకారం భవిష్యత్తులో విద్యుత్ రంగం ప్రైవేటుపరమై సబ్సిడీలు పోతాయని ప్రజలపై రైతులపై మరింత భారం పెరగనుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. కార్మికులు, రైతులు, అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుద్దె అశోక్, కళ్యాణి సంపత్, శ్రీను, ప్రసాద్, మహేష్, తేజావత్ రమేష్, గుగులోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ అభ్యర్థుల నామినేషన్‌లు



### 15వ వార్డ్ అభ్యర్థి గా చకిలేల.అలివేణి నాగరాజు.

### 14వ వార్డ్ అభ్యర్థి గా మడిపెద్ది.స్రవంతి మల్లేష్.

### 9వ వార్డ్ అభ్యర్థి గా కిన్నెర కవిత సతీష్.

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు జనవరి 30**

తొర్రూర్ మున్సిపల్ ఎన్నికలలో బి ఆర్.ఎస్.అభ్యర్థులుగా,మూడవరోజు 15 వ వార్డు నుండి చకిలేల. అలివేణి నాగరాజు, 14వ వార్డు అభ్యర్థిగా మడిపెద్ది స్రవంతి మల్లేష్, 9 వ వార్డ్ అభ్యర్థిగా కిన్నెర కవిత సతీష్ లు తమ వార్డుల కార్యకర్త లు నాయకు ల తో నామినేషన్ వేయడం జరిగినది. నామినేషన్ వేసిన అభ్యర్థులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో తమ వార్డు ల లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ వార్డు అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. గతంలో తొమ్మిదో వార్డ్ అభ్యర్థిగా చకిలేల. అలివేణి నాగరాజు పోటీ చేసి అఖండ మెజార్టీతో గెలిచి వార్డు సభ్యులకు అందుబాటులో ఉండి వార్డును ఎంతగానో అభివృద్ధి చేసినామణి ఈ సారి 15 వ వార్డ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నా నాని వార్డు అభివృద్ధికి నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సహకరి స్తామని తెలిపారు ఈ సారి తొమ్మిదో వార్డ్ ఎస్సీ జనరల్ కావడంతో కిన్నర .కవిత సతీష్ ల కు అవకాశం లభించినది. 9వ వార్డులో చఖిలేల మణిరాజ్ సహకారంతో వార్డ్ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. 14వ వార్డు నుండి గతంలో ఎన్నమనేని శ్రీనివాసరావు బిఆర్ఎఫ్ అభ్యర్థిగా గెలుపొందినారు శ్రీనివాస్ రావు సహకారం తో ఈసారి స్థానం బీసీ మహిళ కావడంతో 14 వ వార్డ్ లో మడిపెద్ది స్రవంతి మల్లేశము కు భారత రాష్ట్ర సమితి అవకాశం ఇచ్చినది. వారు మాట్లాడు తూ సభ్యులకు అందుబాటులో ఉంటూ వార్డు, అభివృద్ధికి,తోడ్పడుతానని ,మాట్లాడుతూ తెలిపినారు.



# రేణుక శ్రీనివాస్ గౌడ్ 8 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 30**

సదాశివపేట పట్టణంలో 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ వార్డు ప్రజలతో కలిసి ర్యాలీగా నిర్వహించుకుంటూ బాణసంచా పేలులతో, దర్గాలో పూజలు నిర్వహించి, కాంగ్రెస్ దుంధాశీ ఆట పాటలతో, డీజే పాటలతో డ్యాన్సు నిర్వహించుకుంటూ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ అనుచరులతో కలిసి వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త గొల్ల సోమశేఖర్ భారీ ఎత్తున ర్యాలీ

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 30**

సదాశివపేట పట్టణంలో 8వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త గొల్ల సోమశేఖర్ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. శుక్రవారం నాడు సాయిబాబా గుడి సమీపంలో తన స్వగృహం నుండి కళాకారులచే, మహిళలు బోనాలతో, బతుకమ్మలతో అంగరంగ వైభవంగా ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వార్డు ప్రజలు పాల్గొన్నారు.